

# నవభూమి

## నల్లగొండ అనుబంధం

16 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# నల్గొండకు మహర్దశ

- రూ.516 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అనుమతి
- తప్పనున్న ట్రాఫిక్ ఇక్కట్లు

**నల్గొండ-నవభూమి**

బైపాస్‌గా విస్తరించనున్న హౌసింగ్‌బోర్డుకాలనీ రోడ్డు నల్గొండ, సూర్యాపేట జిల్లాల ప్రజలు, వ్యాపారుల కల నెరవేరనుంది. జాతీయ రహదారి-565లో నకిరేకల్-నాగార్జున సాగర్ మార్గంలో నల్గొండ పట్టణం వద్ద బైపాస్ రోడ్డు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మహారాష్ట్రలోని సిరోంచ నుంచి మొదలు వయా నకిరేకల్, నల్గొండ, నాగార్జునసాగర్ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల, ఎర్రగొండపాలెం, కనిగిరి, చిత్తూరు వరకు జాతీయ రహదారి నెంబరు 565 నిర్మిస్తున్న విషయం తెలిసిందే. మూడు రాష్ట్రాలను అనుసంధానిస్తూ నిర్మిస్తున్న ఈ జాతీయ రహదారిలో నల్గొండ పానగల్ కూడలి నుంచి 14 కి.మీ మేర నాలుగు వరసల బైపాస్ రహదారి నిర్మాణానికి రూ.516 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు సోమవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదిక ద్వారా ప్రకటించారు. బైపాస్ నిర్మాణంతో వాహనదారులకు మరింత రవాణా సౌకర్యం మెరుగు పడనుంది.

**మారనున్న రూపురేఖలు**

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల అనుసంధానానికి జాతీయ రహదారి-565 కీలకమైనది. ఈ దారిలో నాలుగు వరసల బైపాస్ నిర్మాణంతో నల్గొండ రూపురేఖలు మారనున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే పట్టణంలో వాహనాల రద్దీ తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్య తీరనుంది. నల్గొండ, చండూరు, మునుగోడు, కనగల్, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, మాల్, సంస్థాన్ నారాయణపురం మండలాలకు రవాణా సౌకర్యం మరింత సులువుకానుంది. నకిరేకల్-నాగార్జున సాగర్ దారిలో సురక్షితమైన ప్రయాణానికి దోహదం చేస్తుంది. నల్గొండ పురపాలిక పరిధిలో వెనుకబడిన ప్రాంతాలైన పాతబస్తీ, మామిళ్లగూడ, మర్రిగూడ, పానగల్, కతాలగూడ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

**ప్రతిపాదిత రోడ్డు**

**నాలుగు వరసల రోడ్డుకు ప్రతిపాదన ఇలా..**

నకిరేకల్-మాచర్ల సెక్షన్ పరిధిలో నల్గొండ పట్టణంలో గత పదేళ్లుగా జాతీయ రహదారి విస్తరణ పనులు నిలిచిపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వానికి వ్యాపారులు మొర పెట్టుకున్నా ఆలకించే వారు కరవయ్యారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రూ.700 కోట్ల ప్రతిపాదనలతో బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరిన విషయం విదితమే. మంత్రి అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఫిబ్రవరిలో పచ్చజెండా ఊపింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బైపాస్ నిర్మాణానికి మూడు మార్గాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనల పంపించారు. అందులో పానగల్ ఛాయా సోమేశ్వరస్వామి ఆలయం నుంచి వయా పానగల్, మర్రిగూడ మీదుగా హౌసింగ్‌బోర్డుకాలనీ, సంతోష్‌నగర్, కతాలగూడ, గంధవారిగూడెం, ఎస్-ఎల్‌బీసీ మెడికల్ కళాశాల వరకు 14 కి.మీ. మేర నాలుగు వరసల బైపాస్ రోడ్డు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. రోడ్డు అలైన్‌మెంటు విడుదల కావడంతో నిర్మాణ పనులకు అవసరమైన కసరత్తు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టింది. భూసేకరణకు అవసరమైన సర్వే ఇప్పటికే ప్రారంభమైంది. రెవెన్యూ అధికారులు ఎనిమిది కి.మీ మేర సర్వే పూర్తి చేశారు.




# రా..రమ్మని

## వద్దు..వద్దు వెళ్లమని..

- ఉరుకులు పరుగులు పెట్టించిన విద్యాశాఖ
- అర్ధరాత్రి వరకు కొనసాగిన ఈ తంతు
- చివరకు కౌన్సిలింగ్..పోస్టింగ్ ఉత్తర్వులు
- చిరాకు తెప్పించినా..చివరకు ఆనందం



**నల్గొండ-నవభూమి:** వేలాది మంది అభ్యర్థులతో పోటీపడి కష్టపడి చదివి డీఎస్సీ-2024 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ద్వారా పాఠశాలల కేటాయింపు ప్రక్రియ నిర్వహణ కొంత ఆవేదనకు గురిచేసింది. కొత్తగా సర్కారు ఉద్యోగం వచ్చిందన్న సంతోషం ఉన్నా కౌన్సెలింగ్‌కు పిలిచి.. తీరా వచ్చాక రద్దయ్యిందని చెప్పడం... తిరిగి అక్కడి నుంచి వెనుదిరిగి స్వగ్రామాలకు వెళ్లాక మళ్లీ ఫోన్లు చేసి కౌన్సెలింగ్‌కు రావాలని చెప్పారు. దీంతో ఆగమేఘాల మీద మధ్యాహ్నం తరువాత కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. అభ్యర్థులను ఉరుకులు పరుగులు పెట్టించారు విద్యాశాఖ అధికారులు. కౌన్సెలింగ్‌కు హాజరై ఆర్డర్ పొందాక కాస్త సంతోషం అనిపించినా విద్యాశాఖ కౌన్సెలింగ్ నిర్వహణ తీరును, అర్ధరాత్రి వరకు నిర్వహించడంపై అభ్యర్థులను కొంత ఆవేదనకు గురిచేసింది.

**అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర నుంచి పోస్టింగ్ ఉత్తర్వు అందుకుంటున్న అభ్యర్థి**

డీఎస్సీ- 2024లో నియామక ఆర్డర్లు పొందిన అభ్యర్థులంతా మంగళవారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. అభ్యర్థులకు ఒక రోజు ముందే ఆ శాఖ సిబ్బంది ఫోన్లు చేసి ప్రభుత్వ డైట్ కళాశాలకు రావాలని చెప్పారు. ఉదయం 10 గంటలకు అక్కడకు చేరుకున్న వారికి కౌన్సెలింగ్ రద్దయ్యిందని అధికారులు చెప్పారు. అధికారికంగా ప్రకటించడంతో చాలా మంది వెనుదిరిగి గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. తీరా మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ఫోన్లు చేసి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అప్పటికే దూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా వ్యయ ప్రయాసలతో ఉరుకుల పరుగులతో తిరిగి ప్రభుత్వ డైట్ కళాశాల కౌన్సెలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. మధ్యాహ్నం 3.30 ప్రాంతంలో అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డీఈవో బి.భిక్షపతి ఆధ్వర్యంలో జిల్లాలో మొత్తం 535 పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్జీటీ (తెలుగు) 366 పోస్టులు, ఎస్జీటీ (ఉర్దూ) 4, ఎల్పీ(హిందీ) 10, ఎల్పీ(తెలుగు) 12, ఎల్పీ(ఉర్దూ) 1, పీఈటీ(తెలుగు) 3, పీఈటీ(ఉర్దూ) 3, ఎస్ఏ(ఆంగ్లం) 20, ఎస్ఏ(హిందీ) 7, ఎస్ఏ(తెలుగు) 17, ఎస్ఏ(ఉర్దూ) 1, ఎస్ఏ(గణితం) తెలుగు 12, ఎస్ఏ(ఫిజిక్స్) తెలుగు 2, ఎస్ఏ(బయాలజీ) తెలుగు 24, ఎస్ఏ(బయాలజీ)ఉర్దూ 1, ఎస్ఏ(సోషల్)తెలుగు 37, ఎస్ఏ(ఫిజికల్ ఎడ్యుకేషన్) 3, ఎస్ఏ(స్పెషల్ ఎడ్యుకేషన్) 12 పోస్టులకు కౌన్సెలింగ్ జరిపారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించి రాత్రి 8.30 వరకు కౌన్సెలింగ్ పూర్తి చేశారు. రాత్రి 8.45 ప్రాంతంలో ఎస్జీటీ మండల పరిషత్ పాఠశాలలకు కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టారు. 342 మందికి పైగా ఉండటంతో అర్ధరాత్రి వరకు కౌన్సెలింగ్ కొనసాగింది. తర్వాత పాఠశాలలు కేటాయించిన వారికి ఉత్తర్వులు ఇస్తున్నారు.



# ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

## నివాళులర్పించిన చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్లు





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 15 :** తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించిన యువత భవిత కోసం తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి ఏ పీ జే అబ్దుల్ కలాం అని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మీ భార్గవ్, అమృతం దుర్గాసత్యం, పత్తిపాటి సంజాత నవాబ్, చిదళ్ళ సత్యవేణి శ్రీనివాస్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, సాధినేని ప్రవంతి శ్రీనివాస్,ఎండీ.సాదేఖా ఖాదర్, మలగం రమేష్, బంటు రమేష్, ఎం.ఎ.సలీమ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు పాల్గొన్నారు.

# గీతన్న భీమా పథకం అమలు చేయాలి

## సంఘం నాయకులు చౌగాని, వీరెపల్లి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ :** గీతన్న భీమా పథకం అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని తక్కెలపాడు గ్రామంలో ఆ సంఘం 67వ వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఏర్పడి 67 సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు చేసిన ఉద్యమాలు సాధించిన ఫలితాలను గుర్తు చేసుకుంటూ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మేకులు పూర్తి చేసే వారందరికీ ఉచితంగా ఇవ్వాలన్నారు. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు గీతన్న భీమా పథకం అమలు చేసి సహజ మరణాలు కూడా వర్తింపచేయాలన్నారు. నీరా కేఫ్ టూరిజం శాఖ నుండి తొలగించి టాడి కార్పొరేషన్కు అప్పగించాలన్నారు ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా నెల రోజుల్లో ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు విధానం తొలగించి వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగిన వర్తింపచేయాలన్నారు. వీటితో పాటు అనేక డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. వార్షికోత్సవాలను కల్లుగీత కార్మికుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చౌగాని వెంకన్న, గుండు నాగయ్య గబ్బిల సోమయ్య, నరసింగుల సోమయ్య, జి.శ్రీనివాస్, అంతయ్య, భాస్కర్, బ్రహ్మచారి పాల్గొన్నారు.



# ధరల పెరుగుదలకు నిరసన

- ఈ నెల 17నుండి నిరసన
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 15 :** నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిత్యావసర వస్తువుల ధరలను వ్యతిరేకంగా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతుందని ఆరోపించారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మరోపక్క ప్రజలపై పన్నులు వేస్తూ పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతన్న, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని నిరసిస్తూ పట్టణ, మండల, జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు విద్యా వైద్యం అందుబాటులో లేకుండా పోయిందని, రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, అవినీతికి అంతం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నట్లు ఉందని ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకొని కాలం గడుపుతున్నారని రాజకీయ విలువలు పూర్తిగా దిగజారిపోయాయని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ ప్రజలను పట్టించుకోవడంలేదని వాటిని నిరసిస్తూ ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. త్వరలో మిర్యాలగూడలో జరగబోయే సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 21న ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎస్కే ఆయూబ్, రేమిడాల పరశురాములు, ఎండి.అంజద్, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, పి.రామ్మూర్తి, పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, దేశిరం నాయక్, రామారావు, నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

# గాలికుంటుతో ప్రమాదం



**నేరేడుచర్ల-నవభూమి :** పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు ఒకటి. సకాలంలో వ్యాధి లక్షణాలను గురించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు, వాటి పాలు దాగిన దూడలు మృత్యువాత పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీకి పశు సంవర్థక శాఖ సిద్ధమైంది. జిల్లావ్యాప్తంగా 23 మండలాల్లో 1.86 లక్షల పశువులు ఉంటాయని అంచనా వేసి, 46 బృందాలను ఏర్పాటు చేంది. ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు టీకాల పంపిణీ కొనసాగనున్నది. జిల్లాలోని 5 పశు వైద్యశాలలు, 41 ప్రాథమిక చికిత్స కేంద్రాలు, 42 గ్రామీణ పశువైద్యశాలలతోపాటు అన్ని గ్రామాల్లో ఆవులు, ఎద్దులు, గేదెలకు టీకాలు వేయనున్నారు.

**వ్యాధి వ్యాప్తి ఇలా..**

గాలికుంటు వ్యాధి పికోర్నా విరిడే వైరస్ ద్వారా వస్తుంది. పశువులు కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల వ్యాప్తి చెందుతుంది. పశువులు అలాంటి ఆహారం, నీరు తీసుకోకుండా పాడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి.

**గుర్తించడం ఇలా..**

గాలి కుంటు సోకిన పశువుల ఉష్ణోగ్రత 104 డిగ్రీల నుంచి 106 డిగ్రీల వరకు ఉంటుంది. నోరు, నాలుక, పెదవులు, చిగుళ్ళు, కాలి గిట్టల దగ్గర బొబ్బలు వస్తాయి. 24 గంటల తర్వాత అవి పగిలి పుండ్లుగా మారుతాయి. ఈ వ్యాధి సోకిన జీవాలు నోటిలో పుండ్ల నొప్పి కారణంగా మేత తినవు. దాంతో నీరసించిపోతాయి. నోటి నుంచి లాలాజలం కారుతుంటుంది. కాలి గిట్టల్లో ఉన్న పుండ్లు వల్ల సరిగ్గా నడవలేవు. వ్యాధి సోకిన తరువాత పాలు ఇవ్వడం తగ్గుతుంది. లేత వయస్సు గల పశువులకు వ్యాధి సోకితే మరణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొన్ని పశువుల్లో బొబ్బలు పొదుగుపైన ఏర్పడితే పొదుగు వాపునకు దారి తీస్తుంది.

**చికిత్స..**

పశువుల నోరు, కాలి గిట్టల మధ్య ఏర్పడిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావకంతో శుభ్రంగా కడుగాలి. తరువాత బోరోగ్లిజరిన్ పేస్టను పుండ్లపై రాయాలి. పెన్సిలిన్ వంటి యాంటిబయోటిక్ మందులను పశువులకు అందించాలి. హోమియోలోనూ ఈ వ్యాధి నివారణకు మందులు ఉన్నాయి.

**నివారణ చర్యలే ముఖ్యం**

పశువుల్లో గాలి కుంటు వ్యాధి సోకిన తర్వాత జాగ్రత్తలు తీసుకునే కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ముఖ్యం. నాలుగు నెలల వయస్సు నిండిన పశువులు, జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి. గేదెలు, ఆవులకు 2 మిల్లీలీటర్ల చొప్పన టీకా ఇవ్వాలి. ప్రతి ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా టీకాను వేయిస్తే గాలికుంటు వ్యాధి సోకదు. వ్యాధి సోకిన గేదె పాలను దూడలకు తాగించకూడదు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

# ప్రైవేట్ కాలేజీలు బంద్

**రామగిరి-నవభూమి :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కోసం ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు ఆందోళన బాట పట్టాయి. తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ) ఆధ్వర్యంలో ప్రభుత్వానికి, ఎంజీయూ రిజిస్ట్రార్‌కు బంద్ నోటీసు అందించినా స్పందన లేకపోవడంతో సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 76 కాలేజీలను తెరవలేదు. సర్కారు నిర్లక్ష్యంతో కళాశాలలు నిర్వహించలేని పరిస్థితి నెలకొందని పలు యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలను బంద్ చేసి రామగిరిలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాల వద్దకు ఆయా యాజమాన్యాలు, అధ్యాపక బృందాలు చేరుకున్నాయి. ఫ్లెక్సీలు, ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా టీపీడీపీఎంఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయపోవడంతో కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 15 :** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన సురివి మౌనిక, ఎదురోజు ఐశ్వర్య లు 2023-24 ఎంబిబిఎస్ నీట్ ప్రవేశ పరీక్షలు ప్రతిభ చాటారు. మండలంలోని గ్రామమైన ఇంద్రియాల నుండి ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో ఎంపికైన నేపథ్యంలో మాజీ సర్పంచ్ బండికృష్ణ విద్యార్థులును శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన విద్యార్థులు రానున్న రోజుల్లో డాక్టర్లుగా మారడం గ్రామానికి ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. ప్రజల విద్యార్థులకు తమ వంతుగా మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్ర వెంకటేష్, గడ్డం శ్రీనివాస్, గంగాపురం జంగయ్య, గరిస జంగయ్య మాకోలు రాజశేఖర్, శెట్టి శివాజీ , శనిగారం మని, రేవల్లి అశోక్, తదితరులు ఉన్నారు

# పుట్ట సైదులు మరణం తీరని లోటు

### శ్రద్ధాంజలి ఘటించిన బీసీ నేత ధనుంజయ నాయుడు

**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి :** పుట్ట సైదులు మరణం సమాజానికి, బీసీ ఉద్యమానికి తీరని లోటని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.కాచ వారి గూడెం మాజీ సర్పంచి,బిసి ఉద్యమకారుడు పుట్టా సైదులు అనారోగ్యతో మృతిచెందగా హుజూర్ నగర్ పట్టణంలోని సైదులు స్వగృహంలో ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వామపక్ష విద్యార్థి ఉద్యమంలోనూ, యువజన ఉద్యమంలోనూ పనిచేసే ఈ ప్రాంతం లో వారి సమస్యల పరిష్కార కోసం నిరంతరం కృషి చేశాడని ఆయన గుర్తు చేశారు.పలు స్వచ్ఛంద సేవా సంస్థలకి ఆర్థికంగా సామాజికంగా వెన్నుదన్ను గా నిలచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేవాడని, అలాంటి వ్యక్తి భౌతికంగా దూరం కావడం బాధాకరమని, పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కృషి చేయడమే ఆయనకిచ్చే నివాళి అని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ శ్రీనివాస్ మేకల శ్రీనివాసరావు కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి నాయకులు అయిల నాగేశ్వరరావు పాలకూరి బాబు పందిరి పుల్లారెడ్డి ఎండి అజీజ్ పాషా బత్తిని మల్లయ్య ఎస్.కె రసూల్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ వార్డు కమిటీలు సజావుగా వేయాలి

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్





**మిర్యాలగూడ అక్టోబర్ 15 :** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 48 వార్డు కమిటీలు సజావుగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో భార్గవ్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా కమిటీలు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లను కోరారు. కమిటీకి వార్డు కౌన్సిలర్ చైర్మన్గా, వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా, స్వయం సహాయక సంఘాల నుండి ఇద్దరు, ఒక ఎస్సి, ఎస్టీ, బిసి, ముగ్గురు సాధారణ సభ్యులను నియమించాలని కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేసి తనకు సమర్పించాలని ఆయన కోరారు. కమిటీల విధివిధానాలు రావాల్సి ఉందని ఆయన అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత బర్త్ డే డిజె హంగామా... నేతలపై కేసు నమోదు చేసిన పోలీసులు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 15 :** మిర్యాలగూడ పట్టణంలో సోమవారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి వరకు బంగారుగడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాంగ్రెస్ నేత చిలుకూరు బాలు బర్త్ డే పేరుతో అనుమతి లేని డిజెతో ర్యాలీ హంగామా చేసిన వారిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ తన కార్యకర్తలతో కలిసి తన పుట్టినరోజు వేడుకల కోసం ప్రభుత్వ అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఒక డీసీఎంలో డీజే బాక్సుల సౌండ్ పెట్టి న్యూసెన్స్ క్రియేట్ చేసిన కారణంగా డీజే ను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. అంతే కాకుండా సదరు చిలుకూరి బాలకృష్ణ, నిర్వాహకులపై, డీజే యజమానీపై కేసులు నమోదు చేశామని టూ టౌన్ పోలీసులు తెలిపారు.



# 18నుండి మండలాల వారీగా ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సమీక్ష సమావేశాలు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 15 :** ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 18 నుండి మండలాల వారిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ప్రజాసమస్యలపై ఈ నెల 18న దామరచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మండలంకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో, ఈ నెల 19న అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, ఈ నెల 21న ఉమ్మడి వేములపల్లి మండలం అధికారులతో వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఆయా మండలాల్లో ఎలాంటి ప్రజాసమస్యలున్న ఎమ్మెల్యే ద్వారా అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# 450 దూడలకు గాలికుంటు వ్యాధినివారణ టీకాలు

### పశువైద్యాధికారి డాక్టర్ రమాదేవి





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 15 :** మిర్యాలగూడ మండలంలో 3 నెలలు పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు మంగళవారం వేసినట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి విలేఖరులకు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ పశువైద్యశశాల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, విఏ ఆసీమ్, ఓఎస్ లు నారాయణ, శ్యాంలు, గోపాలమిత్రలు, శ్రీను, ప్రవీణ్, నాగమ్మ, శ్రీనులు మిర్యాలగూడ మండలంలోని నందిపాడు, ఆలగడప పశువైద్యశాల పరిధిలోని తుంగపాడు గ్రామంలో డాక్టర్ రమాదేవి, విఏ సుబానా, శ్రీకాంత్, ఓఎస్ వాళ్యా, విజయ, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, అశోక్, తుంగపాడు పివిసి పరిధిలోని తడకమల్ల గ్రామంలో డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఓ జానిపాషా, కృష్ణ, ఓఎస్ నర్సయ్య, ఎఎంలు వెంకట్ రెడ్డి, విజేందర్, సతీష్, ప్రభాకర్, సందీప్ లు గ్రామాలలో సిబ్బందితో టీకాలు వేశారని తెలిపారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉచిత గాలి కుంటు నివారణ టీకాను రైతులు వినియోగించుకోవాలి

**పెన్‌పహాడ్-నవభూమి :** పెనపహాడ్ మండల పాడి రైతులకు తెలియచేయునది ఏమనగా చూడి, పాడి గేదలకు, 3 నెలల పై బడిన దూడలకు, ఎద్దులకు, ఆవులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు ఈ రోజు నుండి అనగా 15-10-2024 నుండి 15-11-2024 వరకు నెల రోజులు 3బృందాలు మండలం లొ అన్ని గ్రామాలలో ఈ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున అపోహలు వీడి రైతులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోగలరని పెన్ పహాడ్ సంవర్ధక శాఖ డా. వెంకన్న ,. డా. వై. కిరణ్ కుమార్ సైదయ్య తదితరులు పాల్గొన్నారు

